క్లుప్తంగా

కళాశాలలో సంక్రాంతి సంబరాలు



ఆర్‌ఆర్‌డీఎస్ కళాశాలలో సంక్రాంతి సంబరాల దృశ్యం

భీమవరం: స్థానిక ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన తెలిపారు. కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో రంగవల్లులు, సంప్రదాయ వస్త్రధారణ పోటీలు, ఫుడ్‌ఫెస్టివల్‌ను నిర్వహించామన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందచేశామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మీకాంతం, పీడీ ధనుంజయ్, పి.అరవింద్‌స్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్రాంతి సందడి



సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆకివీడు: స్థానిక బాలిక ఉన్నత పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో సంబరాల్లో పాల్గొని ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. భోగి మంటలు వేసి, సంక్రాంతి ముగ్గులు పెట్టి, బొమ్మల కొలువుతో కార్యక్రమాల్ని ఆనందంగా నిర్వహించారు. సంబరాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను స్థానికులను ఆకట్టుకున్నాయి.

కోడి పందేలకు దూరంగా ఉండాలి

పాలకోడేరు: సంక్రాంతి సందర్భంగా ఎవరైనా కోడిపందేలు, జూదం, కోత ఆట, గుండాట, బెట్టింగులు హైకోర్టు ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు పాలకోడేరు మండలంలో ఆటోలో మైకు ద్వారా ప్రచారం చేస్తున్నారు. కోడి పందేలు ఆడినా, పాల్గొన్నా, స్థలాలు, టెంటులు, షామియానాలు, సామగ్రి అద్దెకిచ్చినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కోర్ గ్రూపులకు మంచి డిమాండ్



మాట్లాడుతున్న ఐఐటీ ఢిల్లీ మాజీ డైరెక్టర్ రాజు

భీమవరం: ప్రపంచ వ్యాప్తంగా కోర్ గ్రూపులైన ఎలక్ట్రికల్ మెకానికల్, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాలకు మంచి ప్రాధాన్యత ఉందని, అధిక వేతనాలు కూడా లభిస్తున్నాయని ఐఐటీ ఢిల్లీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీఎస్ రాజు పేర్కొన్నారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం కోర్ గ్రూప్ ప్రాధాన్యతపై ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ 1947 నాటికి ప్రపంచానికి దీటుగా దేశాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యసాధనలో ఇంజినీర్ల పాత్ర ఎంతో ఉందని చెప్పారు. ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎం జగపతి రాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో అమెరికాకు చెందిన ప్రముఖ సివిల్ ఇంజినీరింగ్ నిపుణులు వీఆర్ రాజు, ప్రముఖ మెకానికల్ ఇంజినీరింగ్ నిపుణులు పీఎస్ రాజు, కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మాజీ ఉన్నతాధికారి డీఆర్ ప్రసాద్ రాజు, సివిల్ ఇంజినీరింగ్ నిపుణులు జగపతి రాజు, ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు, స్థానిక విష్ణు విద్యా సంస్థలు, డీఎన్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నరసాపురం పీఏసీఎస్‌లో అభివృద్ధి వెల్లువ

నరసాపురం: నరసాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రైతులకు పెద్ద ఎత్తున రుణాలు మాంజూరయ్యాయి. సంఘానికి సంబంధించి ఎంపీసీసీ రుణాలు రూ.3 కోట్లు మంజూరైంది. దీంతో 20 మంది రైతులను ఎంపీసీసీ రుణాల లబ్ధిదారులుగా గుర్తించారు. ఒక్కో రైతుకు రూ.10లక్షలు రుణం మంజూరు చేశారు. మొదటి విడతగా ముగ్గురు రైతులు ఏడిద మహీకుమారి, బళ్ల సోమశేఖర్, ఆకుల వెంకటసత్యానారాయణలకు బుధవారం సంఘ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్ చెక్కులు అందించారు. అలాగే పాల వెల్లువ కార్యక్రమంలో 57 మందికి పశువుల కొనుగోలుకు రూ.17.67 లక్షలు అందించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ బులి మస్తాన్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో సొసైటీల ద్వారా రైతులు ఎలాంటి ప్రయోజనాలు ఉండేవి కాదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొసైటీలను బలోపేతం చేయడంతో రైతులకు లబ్ధి చేకూరే విధంగా అనేక పథకాల ద్వారా మేలు చేస్తున్నామని చెప్పారు. ఎంపీసీసీ రుణాల పరిమితిని భారీగా పెంచి ఇస్తున్నామన్నారు. మరో 10 మందికి త్వరలో రుణాలు అందిస్తామన్నారు. పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున రుణాలు అందిస్తున్నామన్నారు. మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు వైఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం సొసైటీల ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని చెప్పారు.

త్వరలో 3,500 టిడ్కో గృహాల అప్పగింత

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



ఫిల్టరేషన్ ఏరియటర్‌ను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశం చౌక్): ఈ నెల 20వ తేదీ తర్వాత సుమారు 3, 500 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలను అప్పగిస్తామని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన పైపుల చెరువు రోడ్డులో నిర్మించిన ఫిల్టరేషన్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మొదటిసారి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పట్టణంలో కొన్ని వార్డుల్లో మంచినీటి ట్యాంకర్ల కోసం బిందెలు పట్టుకుని ప్రజలు నిలబడే పరిస్థితి ఉందని, ఆ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని 126 ఎకరాల భూమిని సేకరించి 66 ఎకరాల్లో నాడు మహానేత వైఎస్సార్ సహకారంతో రూ.9 కోట్ల నిధులతో భారీ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించి చాలా వరకూ తాగునీటి సమస్యను అరికట్టామని వివరించారు. 2019లో రెండోసారి ఎమ్మెల్యేగా అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణంలో తాగునీటి సరఫరాకు సంబంధించి అభివృద్ధి పనులు చేశామన్నారు. అమృత 2.0 లో మరో రూ.47 కోట్లు మంజూరు చేయించామని, 2053 సంవత్సరం వరకు పట్టణంలో పెరుగుతున్న జనాభా దృష్టిలో పెట్టుకుని అదనపు ఓహెచ్ఆర్‌లను, అదనపు పైపులైన్లను నిర్మించడానికి డిజైన్ తయారు చేస్తున్నామని వివరించారు. అమృత పథకంలో 4, 39, 31వ వార్డుల్లో నిర్మించిన మంచినీటి రిజర్వాయర్లను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. ఈ భారీ మంచినీటి పథకంతో టిడ్కో గృహాలకు నేరుగా ఇక్కడి నుండే మంచి నీరు సరఫరా చేస్తారని తెలిపారు. ఈనెల 20వ తేదీ దాటిన తర్వాత సుమారుగా 3, 500 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలను అప్పగిస్తామని అన్నారు. వెయ్యి గృహాల వరకు పూర్తిగా అన్ని సదుపాయాలను కల్పించామని, మిగిలిన 2, 500 గృహాలకు ఫినిషింగ్ వర్క్ చేస్తున్నారని వివరించారు. పనులు పూర్తి చేసే సమయనికి ఎన్నికల నోటిఫికేషన్ వస్తే గృహ ప్రవేశాలకు ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉందని, మే నెల నుంచి ఆరు నెలల వరకు గృహప్రవేశ ముహూర్తాలు లేవని, అందుకే 3,500 గృహాలను ముందుగానే ఇవ్వనున్నట్టు వెల్లడించారు.

సీసీ రోడ్ల ప్రారంభోత్సవం

భీమరం 1, 4, 5వ వార్డుల్లో సుమారు రూ.1.70 కోట్లుతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. గత నాలుగున్నరేళ్లల్లో రూ.100 కోట్ల నిధులతో భీమవరంలో అభివృద్ధి చేశామన్నారు. ప్రస్తుతం మరికొన్ని అభివృద్ధి పనులు ఆయా వార్డుల్లో నిర్వహిస్తున్నామని, మరిన్ని అభివృద్ధి పనులకు త్వరలోనే నిధులు మంజూరవుతాయని, పనులు కూడా వెంటనే ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రతి వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుమని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఎంఈ త్రినాథరావు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, కోడే యుగంధర్, గూడూరి ఉమాబాల, నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, గంటా సుందర్ కుమార్, రామిశెట్టి జయ సూర్య, ముత్యాలరామారావు, బోసు, మహమ్మద్ ఆసిఫ్, జువ్వాల అంజి, నౌడూరి వెంకటరమణ, పేరిచర్ల సత్యనారాయణ రాజు, అల్లూరి నాగవల్లి, పాలవెల్లి మంగ, గాదిరాజు రామరాజు, కట్ట రవి, పసుపు లేటి శ్రీను, రుద్రాక్ష శీను, నూకల సతీష్, కుప్పిలి వరం, కామిశెట్టి అర్జున్‌రావు, ములపర్తి స్వామి, సాయి విజయరామకృష్ణం రాజు, నడింపల్లి అశోక్ వర్మ, మేకా లక్ష్మణ్, అమృత ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ వర్మ, కీ ఇన్‌ఫ్రా నరసింహ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

భీమవరం: జిల్లా కలెక్టర్ చాంబరులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఏపీ వ్యవసాయ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం 2024 డైరీ, టేబుల్ క్యాలెండరును కలెక్టరు పి.ప్రశాంతి బుధవారం ఆవిష్కరించారు. జిల్లాలో వ్యవసాయ రంగానికి మంచి సేవలు అందించి, రైతు భరోసా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు లక్ష్యాలకు అనుగుణంగా ప్రగతి సాధించారని అన్నారు. ఇదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా వ్యవసాయ రంగానికి మంచి సేవలు అందించి ధాన్యం కొనుగోలులో రాష్ట్రంలోనే మన జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.మురళీకృష్ణ, చైర్మన్ కేఏఎస్ ఎస్ శ్రీనివాసరావు, కార్యదర్శి వైవీఎస్ ప్రసాదు, పబ్లిసిటీ కార్యదర్శి ఎం.నారాయణ, కోశాధికారి డి.రాజేష్, పాల్గొన్నారు.

వ్యక్తి హంగామా

భీమవరం: స్థానిక పెద్దమసీదు వద్ద మతిస్థిమితం లేని వ్యక్తి హంగామా సృష్టించాడు. ఒంటిపై దుస్తులు లేకుండా తిరుగుతూ రోడ్డుపై వెళుతున్న మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని స్థానికులు తెలిపారు. రెండు షాపుల్లోకి వెళ్లి వస్తువులను ధ్వంసం చేయడంతో పోలీసులకు అందిన సమాచారం మేరకు అతనికి దుస్తులు కప్పి, బంధువులకు సమాచారం అందించారు.

నూతన పింఛన్ల పంపిణీ



పాలకోడేరులో పింఛన్లు అందజేస్తున్న దృశ్యం

పాలకోడేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాతలకు పింఛన్ సొమ్మును పెంచారని, పాలకోడేరు సర్పంచ్ ఇంజేటి మరియమ్మ అన్నారు. బుధవారం స్థానిక సచివాలయం వద్ద నూతనంగా పింఛన్లు మంజూరైన 28 మంది లబ్ధిదారులకు సొమ్మును అందజేశారు. ఉపసర్పంచ్ దెందుకూరి వెంకటరాజు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు అందరికి దళారీలు, లంచాల ప్రమేయం లేకుండా పింఛన్‌లు మంజూరు చేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదే అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి కనుమూరి వెంకటరాజు, ఎంపీటీసీ సభ్యులు కొత్తపల్లి స్వాతి, కె.వెంకట నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో..

ఉండి: వృద్ధాప్యం ఒకవైపు, అనారోగ్యం మరోవైపు బాధిస్తున్న సమయంలో జీవితంపై ఆశలు చిగురించేలా పింఛన్ అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు యండగండికి చెందిన శ్రీనివాసల వెంకటధనుంజయశాస్త్రి. గత కొన్నేళ్ళుగా సాంకేతిక కారణాలతో పింఛన్ రాకపోవడంతో గ్రామ సర్పంచ్ గోగుల మండ చినకృష్ణమూర్తి ప్రత్యేక శ్రద్ధతో సమస్యను పరిష్కరించడంతో ధనుంజయశాస్త్రికి పింఛన్ మంజూరైంది. బుధవారం సర్పంచ్ చినకృష్ణమూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ సుజా, వలంటీర్ దుర్గాభవాని గ్రామంలోని ఆయన ఇంటికి వెళ్లి పింఛన్ అందించారు.

ఉత్సాహంగా ‘ఆడుదాం ఆంధ్ర’

ఉండి: ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు మండలంలో ఉత్సాహంగా సాగుతున్నాయి. మండల స్థాయిలో బుధవారం ఉండిలో క్రికెట్ పోటీలు, చెరుకువాడలో కబడ్డీ పోటీలను ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ కె.కొండలరావు, తహసీల్దార్ వై.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామస్థాయి పోటీలు ముగియడంతో ఆటగాళ్లు మండలస్థాయిలో పోటీపడుతున్నారు. యండగండి, మహదేవపట్నం గ్రామాల మధ్య జరిగిన మ్యాచ్‌లో మహదేవపట్నం బ్యాటర్ విలియమ్స్ తన ఇన్నింగ్స్‌లో 10 సిక్స్‌లు,రెండు ఫోర్లుతో 72 పరుగులు చేసి క్రికెట్ పోటీల్లో జోష్ నింపాడు. దీంతో బుధవారం నిర్వహించిన లీగ్ మ్యాచ్‌లు ఆసక్తికరంగా మారాయి.

కాళ్లలో..

కాళ్ల: మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. ప్రధానంగా కోపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరుగుతున్న ఆటల పోటీలను ఆర్డీఓ శ్రీనివాసులు రాజు ప్రారంభించారు. మండల స్థాయిలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర పోటీల్లో భాగంగా కబడ్డీ, క్రికెట్ బ్యాట్మింటన్ పోటీలు నిర్వహించారు. మండలంలో ఏలూరుపాడు, కాళ్ళ, కలవపూడి, సీసలి, కోపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో ఆటల పోటీలు జరుగుతున్నాయి. ఆయా గ్రామల పరిధిలో ఉన్న సచివాలయలల్లో పరిధిలో జరిగిన క్రీడల్లో 35 మహిళలు, పురుషులు జట్లు పాల్గొన్నాయి.స



వీరవాసరంలో ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆకివీడులో..

ఆకివీడు: ఆడుదాం ఆంధ్ర స్థాయి క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని సిద్ధాపురం, ఆకివీడు,చిన కాపురం గ్రామాల్లో పోటీలు ప్రారంభమయ్యాయి. మండలస్థాయి పోటీలను ఎంపీపీ కటారి జయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. గ్రామస్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలు మండల స్థాయిలో తలపడుతున్నారని చెప్పారు. మండలంలోని క్రీడాకారులు నియోజవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచి ప్రభుత్వ అందించే బహుమతులు అందుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఆకివీడు నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఉప్పల పండు, మండల సర్పంచుల సాంబార్ అధ్యక్షురాలు గాలి సామ్రాజ్యం, సిద్ధాపురం సర్పంచ్ చిట్టిబాబు ఉప సర్పంచ్ ఇందుకూరి నారాయణరాజు, ఎంపీడీఓ కందుల వాణి, తహసీల్దార్ విజయలక్ష్మి, పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలు

వీరవాసరం: ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలు వీరవాసరం ఎంఆర్‌కే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభమయ్యాయి. గ్రామ సచివాలయ పరిధిలో విజేతలకు వాలీబాల్, కబడ్డీ, బ్యాట్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి బి.సుజాత రాణి మాట్లాడుతూ జగనన్న ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.జ్యోతి, గ్రామ సర్పంచ్ మంగతాయారు, ఏఎంసీ డైరెక్టర్ మతల కాశి, పీడీలు శ్రీనివాసరావు, వాసు, రాజు తదితరులు పాల్గొన్నారు.



కాళ్ల: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో కబడ్డీ ఆడుతున్న దృశ్యం



ఉండి: హుషారుగా సాగుతున్న క్రికెట్ పోటీలు



ఆకివీడు: కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ప్రజల ఆరోగ్యానికి రక్షగా జగనన్న ఆరోగ్య సురక్ష



వృద్ధుడికి ఆరోగ్య రక్ష బ్రోచర్ ఇస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్. నర్సింహరాజు

ఆకివీడు: ప్రజల ఆరోగ్యానికి రక్షగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలోని మూడు సచివాలయాల పరిధిలో ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పీవీఎల్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్షలో గుండె ఆపరేషన్లు, కిడ్నీ, లివర్, కంటి ఆపరేషన్లు కూడా ఉచితంగా చేస్తున్నారని చెప్పారు. ఆరోగ్య శ్రీ పథకం రూ. 25 లక్షలకు పెంచిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని పీవీఎల్ అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం పాటుపడుతూ అనేక పథకాలు అమలుజేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్నలర్లు పాల్గొన్నారు.

12వ వార్డులో ‘వై ఏపీ నీడ్స్ జగన్’



12వ వార్డులో మాట్లాడుతున్న భోగయ్య

భీమవరం(ప్రకాశం చౌక్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తోన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక 12వ వార్డు అంబేడ్కర్ నగర్‌లో ఈ రాష్ట్రానికి మళ్లీ జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం వార్డు ఇన్‌చార్జి యర్రంశెట్టి కొండ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లేని ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగరవేశారు. అక్కడ జరిగిన సభలో కామన నాగేశ్వరరావు, మానేపల్లి నాగన్నబాబు, పాలవెల్లి మంగ, నల్లం రాంబాబు, రేవూరి గోగురాజు, గుంటా సుందర్‌కుమార్, చింతాడ శ్రీనివాస్, ఇంటి సత్యనారాయణ, మద్దుల కరుణాకర్, చెల్లబోయిన సూర్యప్రకాష్, కట్రెడ్డి వెంకటేశ్వరరావు, ముల్లు నర్సింహమూర్తి, కొండేటి సుధాకర్, దాయం దీనమ, తాటిపాక ఉదయ్, దాయం ప్రకాశం, నల్లం భాను, తుళ్లూరి చంటి, ఉద్దరాజు రామకృష్ణ వర్మ, గాదిరాజు రామరాజు, కనుమూరి విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనుల పరిశీలన

మొగల్తూరు: మండలంలోని కొత్తోట-కోమటితిప్ప రహదారి పనులు చురుగ్గా సాగుతున్నాయి. కొత్తోట, కోమటితిప్ప, జిల్లేడితిప్ప, నీటితిప్ప గ్రామాలకు సంబంధించి రూ.9 కోట్లు ఆర్‌అండ్‌బీ నిధులు మంజూరు కావడంతో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఇటీవల భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. దీనిలో భాగంగా నాలుగు గ్రామాలను కలుపుతూ 17 కిలో మీటర్ల మేర చేపట్టిన రహదారి పనులును బుధవారం వైఎస్సార్ సీపీనాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పరిశీలించారు. చీఫ్‌విప్ ప్రసాదరాజు సూచించినట్టుగా రహదారి పనులును ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పడవల సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ అల్లూరి రంగరాజు, ఎంపీటీసీ సభ్యుడు లింగం ఏసుబాబు, నాయకులు రేవు నారాయణమూర్తి, రేవు రాంబాబు, కొల్లాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నియోజకవర్గంలో వేగంగా రోడ్ల అభివృద్ధి



ఉండి: వాండ్రం రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధి జరుగుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. బుధవారం మండలంలోని వాండ్రం గ్రామానికి 1.5 కిలోమీటర్ల మేర రూ.1.5 కోట్ల అంచనాలతో రోడ్డు నిర్మాణానికి వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు దాసరి వెంకట కృష్ణ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమాన్ని పీవీఎల్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నడూ ఎవ్వరూ చేయని విధంగా సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పనకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ.వేల కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. కేవలం నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూ.100 కోట్లు సీయం ప్రత్యేక నిధుల నుంచి మంజూరు చేశారంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఇంత మంచి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి నియోజకవర్గంలో విజయం అందించాలని ప్రజలు తహతహలాడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వాండ్రం గ్రామ అధ్యక్షుడు బుద్ధరాజు రంగరాజు, ఉప్పలపాటి వెంకట్రామరాజు, కోనాల రాజేంద్ర, కోనాల మహంకాళి, మాదాసు విజయ, దీసిళ్ళ వెంకటరత్నం, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కనపాల ఏసు, ఉండి ఉప సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ఆకివీడు: ఉండి నియోజవర్గంలో ని పలు గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు చెప్పారు. ఆకివీడు, అజ్జమూరు గ్రామాల్లో రూ 2.50 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, తారు రోడ్లు నిర్మాణానికి ఆయన బుధవారం భూమి పూజ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామీ హైమావతి, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగ జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రసూల్ బీబీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేసిరెడ్డి మురళి, మండల వ్యవసాయ సలహాకమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, సర్పంచ్ చలంకూరి చలపతిరావు, తోట రాంబాబు, ముత్యాల రామ్మూర్తి, ఎండీ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

20న ఆక్వా రైతు సంఘం ర్యాలీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆక్వా రైతు సంఘం నాయకులు

పాలకొల్లు సెంట్రల్: ప్రభుత్వ సమక్షంలో ఆక్వా రైతులకు అనుకూలంగా నడుచుకుంటామని చెప్పిన ప్రాసెసింగ్ యూనిట్లు, ఫీడ్ ఫ్లాంట్లు యాజమాన్యాలు వాటిని అమలు చేయడంలో రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీభగవాన్ రాజు అన్నారు. బుధవారం స్థానిక ఆక్వా రైతు సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాంధీ భగవాన్‌రాజు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులతో, ప్లాంట్‌ల యాజమాన్యంతో సమావేశం ఏర్పాటు చేసి ఆక్వా రైతుల సమస్యలు గురించి వివరించగా రైతులకు అనుకూలంగా యాజమాన్యం హామీలిచ్చారన్నారు. కానీ ప్లాంట్‌ల యజమానులు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇష్టారాజ్యంగా మేతల ధరలు పెంచడం, రొయ్య ధరలు తగ్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న పూలపల్లి బైపాస్ రోడ్డు నుంచి 2కే ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఆర్. సత్యనారాయణరాజు, మేడిది జాన్‌రాజు, కోడి విజయభాస్కర్ పాల్గొన్నారు.